RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 113 పేజీలు: 08 మంగళవారం07 అక్టోబర్ 2025



# తెలంగాణకు 9 వేల కోట్ల పెట్టుబడులు

ప్రజా గొంతుక డెస్క్ ఫార్మా రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న తీరుకు తాము ముగ్ధులమయ్యామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో 9 వేల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులకు రెడీ అయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పెట్టుబడులు పెట్టేవారికి.. తమ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. సింగిల్ విండో విధానంలోనే అనుమతులు ఇస్తున్నట్టు వివరించారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు.రాష్ట్రాన్ని ఫార్మా హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు



# అల్లు అర్జున్‌కు వార్నింగ్ ఇచ్చిన ఏసిపి మృతి

ప్రజా గొంతుక డెస్క్ 'పుష్ప 2' తొక్కిసలాట ఘటనపై ప్రెస్మీట్లో హీరో అల్లు అర్జున్కు వార్నింగ్ ఇచ్చిన ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి కన్నుమూశారు. హైదరాబాద్లో తన నివాసంలో ఆదివారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో మరణించారని కుటుంబసభ్యులు తెలిపారు.






బీసీ రిజర్వేషన్లపై పిటిషన్‌ను

# కొట్టివేసిన సుప్రీంకోర్టు

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది.



# ఆల్మట్టి ఎత్తు తగ్గించుకొని రండి

ప్రజా గొంతుక డెస్క్ కర్ణాటక పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఖర్గేతో చెప్పించి ఆల్మట్టి ఎత్తు తగ్గించుకొని రండి. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చేసే ఆల్మట్టి ప్రాజెక్టుపై ఎందుకు మీరు గొంతు విప్పడం లేదు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. మీ రెండు ప్రభుత్వాలకు కాంగ్రెస్ హైకమాండే బిగ్ బాస్. ఖర్గేని పరామర్శించి రాజకీయాలు మాట్లాడేందుకు కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. మీ సొంత జిల్లా సహా దక్షిణ తెలంగాణకు చుక్క నీళ్లు రాకుండా చేసే ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై బెంగళూరులోనే తేల్చుకొని తెలంగాణకు రండి, ఖర్గేని ఒప్పించి.. మెప్పించి ఆయనతో కర్ణాటక ముఖ్యమంత్రికి స్పష్టమైన డైరెక్షన్ ఇప్పించండి, ఆల్మట్టి ఎత్తు తగ్గింపు పై స్పష్టమైన ప్రకటనతోనే, మీరు తెలంగాణలో అడుగు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అని కవిత పేర్కొన్నారు.

# తగ్గనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు..!

ప్రజా గొంతుక డెస్క్ ప్రస్తుతం పెట్రోల్‌తో నడిచే వాహనాలతో పోలిస్తే.. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు అధికంగా ఉన్నాయి. దీంతో వాటి ధర తగ్గుతుందని ఆయన అన్నారు. ఇంధన దిగుమతులకు ఏటా రూ.22 లక్షల కోట్లు ఖర్చువుతున్నందున భారత్ శిలాజ ఇంధనాలపై ఆధారపడటం ఆర్థిక భారం అని, ఇది పర్యావరణానికి కూడా ప్రమాదకరమని, దేశ పురోగతికి స్వచ్ఛమైన శక్తిని స్వీకరించడం చాలా కీలకమని గడ్కరీ అన్నారు.



# పావలా వడ్డీకే విద్యార్థులకు రుణం

ప్రజా గొంతుక డెస్క్ ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెబుతూ దేశంలో ఐఐటీ, ఐఐఎం నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని ఆయన సూచించారు.ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలను ఇప్పించడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు."14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తాము. మరోవైపు బీసీ విద్యార్థులు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాము," అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు



2

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం07 అక్టోబర్ 2025




# ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మధిర ప్రధాన మీడియా జర్నలిస్టులకు ఘన సన్మానం

అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి పాగి బాలస్వామి చేకూరి వినోద్ పల్లబోతు ప్రసాదులకు ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం లో మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు ఎమ్మార్సీ రావు మాట్లాడుతూ ప్రజలకు నిజమైన సమాచారం చేరవేసే క్రమంలో నిరంతరం శ్రమిస్తున్న పాత్రికేయులు సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. మధిర డిపోని మూసివేస్తున్నారని ప్రకటన వచ్చిన వెంటనే మధిర జర్నలిస్టుల స్ఫూర్తితో ఉద్యమం చేపట్టి మధిర డిపోని కాపాడుకున్నామని వారు తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వ్యక్తులు అని వారి సేవలు అమూల్యమని ప్రశంసించారు. అనంతరం ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి పాగి బాలస్వామి చేకూరి వినోద్ పల్లపోతు ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కార్యదర్శి షేక్ నాగుల మీరా డిపో బాధ్యులు గోపాలరావు, జెవి కృష్ణారావు ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్ ప్రచార కార్యదర్శులు వేముల నవీన్ కటికల శ్యామ్ కే కిషోర్ పసుపులేటి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు కోన నరసింహారావు రామకృష్ణ ఇరుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# "కాంగ్రెస్ బాకీ కార్డు" పేరుతో ప్రజల్లోకి బీఆర్ఎస్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 06 ( ప్రజా గొంతుక ) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "బాకీ కార్డు ఉద్యమం"ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , కేపీ వివేకానంద గౌడ్, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి,మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా మోసం చేసిందని ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ బాకీ కార్డు" రూపంలో ప్రజల్లోకి వస్తోందని పేర్కొన్నారు.




# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

ప్రఫుల్ రామ్ రెడ్డి హైదరాబాద్ చిక్కడపల్లి ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ చిక్కడపల్లి జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో ఉద్యమకాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫులు రామ్ రెడ్డి అన్నారు ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్ సంగిశెట్టి క్రిస్టఫర్ వెంకట్ మల్లయ్య ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య సినిమా వేదిక అధ్యక్షులు లారా జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ అన్వర్ పటేల్.బైరాగి ఎర్ర జాన్సన్ కే సాయిలు శంకర్రావు లక్ష్మి కాంతమ్మ సుజ్జి స్వరూపా తదితరులు పాల్గొన్నారు

# నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం.... డి ఎస్పీ శివరాం రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:06 నల్గొండ మండలం నర్సింభట్ల గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన డి ఎస్పీ శివరాం రెడ్డినేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ముఖ్యంఒక సీసీ కెమెరా వందమందికి సమానం..నేరాలను తగ్గించడంలో సీసీ కెమెరాలు చాలా కీలకం...నిందితుల గుర్తింపులో, దర్యాప్తులో కెమెరాల ప్రాముఖ్యతను వివరించిన డి ఎస్పీ ప్రతి ఇల్లు, దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచనఈ కార్యక్రమంలో సి ఐ రాఘవరావు, ఎస్సై సైదా బాబు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుల్ తిరుమలేష్, జెల్ల కోటిలింగం, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దివంగత దమ్మాలపాటి దేశపతి గారి సతీమణి స్వాతంత్ర సమరయోధురాలు రోశమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గాంధీ పదం మండల అధ్యక్షులు బోడేపూడి గోపీనాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓట్ల రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచి మువ్వ వెంకయ్య బాబు కర్లపూడి వాసు నన్నెబోయిన గంగరాజు భూక్యా శ్రీకాంత్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి రామ రాజేష్ ఖన్నా



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:బస్తీ దవాఖానల్లో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్‌కి గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ (ఏ ఐ టి యు సి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బస్తీ దవాఖానల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సపోర్టింగ్ సిబ్బందిని ఇటీవల ఏజెన్సీలకు బదిలీ చేయడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. తిరిగి వారిని కాంట్రాక్టు విధానంలోకి తీసుకురావాలని, అలాగే ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్ ద్వారా ప్రతి నెల 1వ తేదీకి వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, రానున్న రోజుల్లో ఉద్యోగులందరితో కలిసి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నారు అని రామ రాజేష్ ఖన్నా హెచ్చరించారు.



# ఎవరెస్టుపై మంచుతుఫానులో 1000 మంది దిగ్బంధం...

ప్రజా గొంతుక డెస్క్ అక్టోబర్ 6 ఎవరెస్ట్ పర్వతంపై భారీ మంచు తుఫాను బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపున 16,000 అడుగుల ఎత్తులో సుమారు 1000 మంది చిక్కుకుపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. చిక్కుకున్నవారిలో కొందరు హైపోథెర్మియాతో బాధపడుతున్నారు. సహాయక చర్యలు చురుగ్గా కొనసాగుతున్నాయి. స్థానికులు కూడా రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. మరోవైపు, నేపాల్‌లో కూడా భారీ వర్షాల కారణంగా తీవ్ర నష్టం జరుగుతుంది అన్నారు.

# శంకుస్థాపనకే పరిమితమా...?

పార్కు కేటాయించిన స్థలం మురుగునీటి ఆవాసంగా మారిన వైనం .... ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 6/ కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలోని రామవరం, వార్డు నెం. 7 నందు ముదిరాజ్ పవనం ప్రక్కన గత సంవత్సరం సెప్టెంబర్ 27, 2024న ఈ పార్కు అభివృద్ధికి కొరకు రూ. 50.00 లక్షల అంచనా విలువతో (డీఎంఎఫ్ నిధులు) శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక %ం% ప్రణాళిక మరియు విద్యుత్ శాఖామాత్యులు మల్లు భట్టివిక్రమార్క మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.కానీ, శంకుస్థాపన చేసి దాదాపు ఏడాది కావస్తున్నప్పటికీ, పార్కు అభివృద్ధి పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడ పడటం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. పార్కు కోసం కేటాయించిన స్థలం ప్రస్తుతం పూర్తిగా మురుగునీటితో నిండిపోయి, పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టే విధంగా దోమలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు"కేవలం శంకుస్థాపన హడావుడికే ఇంత ఖర్చు చేశారా? ప్రజలకు ఉపయోగపడేలా పార్కును అభివృద్ధి చేసే ఉద్దేశం అధికారులకు లేదా?" అని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయించినా, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసినా, క్షేత్రస్థాయిలో పని జరగకపోవడంపై అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందిదీనిపై ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే స్పందించి, పార్కు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, స్థలాన్ని మురుగునీరు, దోమల బెడద లేకుండా మార్చి, వాగ్దానం చేసిన విధంగా పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





# మంగపేట పీహెచ్‌సీని సందర్శించినకేంద్రఅధికారి




ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 6 / కొత్తగూడెం : ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమం కింద ఆరోగ్య సేవల నాణ్యతను అంచనా వేయడానికి భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల విభాగం అదనపు కార్యదర్శి మరియు కేంద్ర ప్రభారి అధికారి సాల్మన్ ఆరోక్యరాజ్, ఐఏఎస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ జయలక్ష్మి మంగపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, కేంద్ర అధికారి శ్రీ ఆరోక్యరాజ్ పీహెచ్‌సీ వైద్య అధికారి డా. సాయి కళ్యాణ్ తో వివరంగా చర్చించారు. ఈ చర్చల్లో ప్రధానంగా మౌళిక వైద్య సేవలు (ఓపి), ల్యాబ్ పరీక్షల నిర్వహణ, ప్రాంతంలో నమోదవుతున్న మలేరియా కేసుల సంఖ్య మరియు వాటికి అందిస్తున్న చికిత్సపై దృష్టి సారించారు.అంతేకాకుండా, శ్రీ సాల్మన్ ఆరోక్యరాజ్ ఆర్ ఎన్ టి సి పి (పునఃపరిశీలించిన జాతీయ ట్యూబర్‌కులోసిస్ నియంత్రణ కార్యక్రమం) అమలు తీరును మరియు దాని నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యాచరణలో భాగంగా, ఆరోగ్య సేవల నాణ్యతను అంచనా వేయడం, జిల్లాలో తక్షణ మెరుగుదల అవసరమున్న ప్రాంతాలను గుర్తించడం ఈ ఉన్నత స్థాయి సందర్శన యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా తెలుస్తోంది. ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేసే దిశగా కేంద్ర అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలియజేశారు

# దాడిలో యువకుడు మృతి..

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 6) గొడవలో ఒకరిపై దాడి చేయగా యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి నాగ్సాన్ పల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్(35) టైర్ పంక్చర్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఇతని సోదరి సుల్తానా ఏడుపాయల వద్ద చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు.సుల్తానా దుకాణం పక్కన నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి విఠల్ సైతం చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు.కాగా గత కొన్ని రోజులుగా విఠల్ కు వీరితో దుకాణం గిరాకీ విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో ఆదివారం రాత్రి సమయంలో సుల్తానా, మహబూబ్ భార్య రేష్మా దుకాణంలో ఉండగా విఠల్, రాజమణి, యాదగిరి, మహేష్ లు దుకాణం వద్దకు వచ్చి సుల్తానతో గొడవ పడుతున్నారు.దీంతో రేష్మా మహబూబ్ కి ఫోన్ చేసి విషయం తెలిపింది.విషయం తెలుసుకున్న మహబూబ్ అక్కడికి చేరుకోగానే విఠల్ తన భార్య రాజమణి, కొడుకులు యాదగిరి, మహేష్ లు మహబూబ్ పై చేతులతో దాడి చేశారు.కింద పడేసి ఛాతిపై గుద్దుతూ తన్నారు.అడ్డుకోబోయిన వారిని సైతం కొట్టారు.గాయాలైన మహబూబ్ ను చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని చెప్పారు.తన భర్త మృతికి కారణమైన నలుగురిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రేష్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సోషల్ వెల్ఫేర్ గురుకులాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.






(సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ. )ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ఔట్సోర్సింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 14 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు కాలేజెస్ ఉన్నాయని వాటిలో వాచ్మెన్,అటెండర్, ఎలక్ట్రీషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఐసిటి కేటగిరీలలో స్కూలు కు ఐదు మంది చొప్పున 70 మంది విధులు నిర్వహిస్తున్నారని వీరికి గత ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇచ్చేదే కొద్దిపాటి వేతనం అది కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి వచ్చిందని దసరా పండుగ కూడా మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ మాకు డబ్బులు ఇవ్వలేదని అందుకనే మేము జీతాలు ఇవ్వడం లేదని చెప్తున్నారని అన్నారు.ఎన్నికల ముందు అనేక వరాలు ఇచ్చిన ప్రభుత్వం కనీసం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ సత్యనారాయణ,సాంఘిక సంక్షేమ గురుకులాల ఉద్యోగులు పాల్గొన్నారు.



# రాష్ట్ర లో ప్రధానమంత్రి ఫసల్ భీమా అమలు చేయకుండా రైతులను నిండా ముంచుతున్న రేవంత్సర్కార్

–బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీఅధ్యక్షులుయస్.రామచంద్రారెడ్డి. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేద్రం లో బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అధిక వర్షాలకు దెబ్బ తిన్న పంటపొలా లనుసందర్శించి అనంతరం రామచం ద్రారెడ్డిమాట్లాడుతూ. ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు ఎన్నో బుటకపు హామీలు ఇచ్చి గద్దెను ఎక్కి కొన్ని హామీలు తప్ప ప్రధాన హామీలు అమలు చేయకుండా ప్రజలను రైతులనుమోసంచేశాడుఅని ,ముఖ్యముగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ట త్మకంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పతకం ద్వారా రైతులందరికి అన్ని పంటలకు తక్కువ ప్రీమియం తో ఎక్కవ భీమా పతకం ప్రవేశపెట్టడంజరిగింది.ఈ పథకంవలన అధికవర్షాలకు, వర్షాలు తక్కువ ,వైన ఏ ఇతర ప్రకృతి వైపరీత్యా లవలన పంటనష్టం జరిగేతే ఈ పతకం ద్వారా పూర్తిగా నష్టం పరిహారం అందు తుంది అని అన్నారు. కాబట్టి రాష్ట్రంలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రేవంత్ ప్రభుత్వంకు రైతులు, ప్రజల అగ్రహం తప్పదని వారు అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపఅధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, నల్లరెడ్డి, పాలయి రాముడు, నాగరాజు, తిమ్మన్న, రెడ్డెప్ప, వాసురెడ్డి, మురళిధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శివప్రసాద్, వెంకటేష్, తిమ్మప్ప, రాజశే ఖర్, తిమ్మారెడ్డి, సాయినాథ్ రెడ్డి, ప్రతా ప్, గోకారి, రామకృష్ణ, నర్సింహా, ఎద్దుల గోకారి, రఘు, రఘుపతిరెడ్డి, తదితరులు పాలుగోన్నారు.

# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సహాయ కార్మిక శాఖ అధికారి కీ వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కనీసవేతనం 26వేలు, కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మనెంట్,స్కీమ్ వర్కర్ల వేతనాలు,హాస్టల్ వర్కర్స్ సమ్మె విరమణ, పిఎఫ్ అమలుకై ఐఎఫ్టియు డిమాండు.ఏ.సి.ఎల్ కి వినతి పత్రం అందజేత.ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని,మిడ్ డే మీల్స్,హాస్టల్ వర్కర్స్,అంగన్వాడీ,హెల్త్,మున్సిపల్,గ్రామపంచాయతీ తదిత ర స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం 26 వేలు,8 గంటల పని,పీఎఫ్,ఈఎస్ఐ,సామాజిక భద్రత,చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని,20రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న మధ్యాన్న భోజన, హాస్టల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్య క్షులు జే.సీతారామయ్య డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ ఎడల బాధ్యతార హితంగా వ్యవహరిస్తున్నా రని కాంట్రాక్టర్లు,కార్పొరేట్ సంస్థలు,పెట్టుబడిదారుల ప్రయోజనాల ధ్యేయంగా చేసుకొని కార్మికసంక్షేమాన్ని చట్టాలను విస్మరించారని ఆయన విమర్శించారు.గత నెల 7న హైదరాబాదు లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జరిగి న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికుల రాష్ట్ర సదస్సు పిలుపు మేరకు ఈ రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సహాయ కార్మిక శాఖ అధికారి( ఏ.సి.ఎల్) శర్ఫుడిన్ కివినతిపత్రంసమర్పించారు.ప్రతినిధి వర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య,రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వర రావు,జిల్లా కోశాధికారి మల్లికార్జున్,జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు,టి.శరత్ ఉన్నారు.ఈ సందర్భంగా సీతారామయ్య ప్రసంగిస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలోకీలకమైన పాత్రను పోషిస్తున్నారని వారి సమస్యలు ఎడల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులపై అనేకచోట్ల వేధింపులు జరుగుతున్నాయని కార్మికుల పరిశ్రమల్లో రక్షణ చర్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఫలితంగా భారీ ప్రమాదాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని 60 మంది కార్మికులు రాష్ట్ర రాజధాని సమీపాన సజీవదాహరణమైన విషయాన్ని చూస్తే కార్మికుల రక్షణ పరిస్థితి స్పష్టం అవుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వం రాష్ట్రంలో దేశంలో ఉన్న సంఘటిత అసంఘటిత రంగాలకు చెందిన 70 కోట్ల మంది కార్మికుల ప్రయోజనాల కోసం ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు నెలరోజులుగా జరుగుతున్న మధ్యాహ్న భోజనం హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మెళన రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం అనుసరిస్తున్న వైఖరిని చూస్తే కార్మిక శాఖ ప్రభుత్వం వైఖరిని స్పష్టం చేస్తుందని అన్నారు వెంటనే రాష్ట్రాల వర్కర్లు సమ్మె చేస్తున్న కార్మికులకు వేతనాలు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించేలా చర్యలు తీసుకొని సమ్మెను విరమింప చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇష్టు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు మల్లికార్జున్ రావు, మంకెన వెంకటేశ్వర్లు శరత్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం కాంగ్రెస్ పార్టీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా గొంతుక అక్టోబర్/6 మణుగూరు మండల కేంద్రంలోని నిర్వహించిన పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశం లో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యగారు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుగార డిసిసి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న , చందలింగయ్య దొరగారు. టి పి సి సి మెంబర్ చందా సంతోష్ , అన్ని మండల సీనియర్ నాయకులు, నాయక మనురాళ్లు, పినపాక నియోజకవర్గం పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ నందుస్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశం లో పాల్గొన్న .పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి . ఎమ్మెల్యే.మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల వ్యూహాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ లుగా గ్రామాల నుంచి పోటీ చేయదలచిన నాయకులు, కార్యకర్తలు తమ పేర్లను పార్టీకి సమర్పించాలని సూచించారు. సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం పార్టీ అధిష్టానం బాధ్యతగా ఉందని అన్నారు. గత ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విజయానికి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే.పాయం అన్నారు.ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల




# దశదినకర్మకు హాజరైన.అశ్వాపురం మండల బిఆర్ఎస్పార్టీ నాయకులు

ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక అక్టోబర్/6 మొండికుంట గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పగడాల వెంకట్ రెడ్డి రామీరెడ్డి తండ్రిగారైన పగడాల మల్లారెడ్డి దశ దిన ,కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన.అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మండల బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివారపు డాక్టర్ బాబు,నాయకులు మిట్టకంటి వెంకట్ రెడ్డి,పగడాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 06 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్.జి విస్టాస్ లో బిటి రోడ్డు పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా సమ్యసపై స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.40,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, ఎక్స్ వార్డు మెంబెర్ కావాలి గోపాల్ ముదిరాజ్, ఎక్స్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, జైబెరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు భాగ్యరెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రారంభోత్సవం

చౌటుప్పల్' (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లో గల లక్కారం వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందని అధ్యక్షులు చుక్క యాదయ్య తెలిపారు.ఇటీ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కానుగు బాలరాజు,మాజీ వార్డ్ మెంబర్ గుండెబోయిన ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు బద్రి గాలయ్య నందగిరి వెంకటేష్ కార్యదర్శులు కోశాధికారులు కమిటీ సభ్యులు అందరు కలిసి ఘనంగా ప్రారంభోత్సవ చేసుకోవడం జరిగిందని అధ్యక్షులు యాదయ్య తెలిపారు.




# కందుకూర్ మండల కేంద్రంలో..

## దంతోజి నరసింహ చారి జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్న కందుకూర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ నరసింహ చారి మహేశ్వరం మండల కేంద్రంలో కష్టాలలో ఉన్న వాళ్లకు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తూ మండల కేంద్రంలో హస్తం గుర్తును బలపరుస్తున్న యువ జన నాయకులు ఏపూరి నరసింహ పుట్టినరోజు సందర్భంగా.. దంతోజి నరసింహ చారి మరియు ఏపూరి నరసింహ పుట్టినరోజులు ఒకేరోజు ఉండడంతో ఇద్దరిని షాలోతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# ఓట్ చోరీపై తెలంగాణ కాంగ్రెస్ కదం..

ఊరూరా సంతకాల సేకరణ యుద్ధం..ప్రతి గ్రామ గ్రామాన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ౧ దేప భాస్కర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఏఐసిసి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ం% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ...ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.తొలగించిన అర్హుల ఓట్ల నమోదు, ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందే ఫోటోలతో కూడిన ఓటర్ లిస్ట్ ను బహిరంగపరచాలని డిమాండ్ చేస్తుంది.బీజేపీ చేస్తున అక్రమా ఓట్ చోరిపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ యుద్ధం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు,మహిళ నాయకురాలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

# శివాలయ గుడి నిర్మాణం పూర్తి చేయాలి

అసంపూర్తిగా ఉన్న శివాలయం గుడి నిర్మాణం పూర్తి చేయాలని 150.000 రూపాయలు డొనేషన్ చేసిన ఘనపూర్ రాఘవేందర్ గౌడ్.అందరి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేస్తాం.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శివ బండ శివాలయం పెండింగ్ లో ఉన్న గుడి పిల్లర్స్ నిర్మాణం జరుగుతున్నది మేస్త్రి తమిళనాడుకు చెందిన రాజుకు సోమవారం రోజు ఒక లక్షా 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.అసంపూర్తిగా ఉన్న శివాలయం గుడి నిర్మాణం పూర్తి చేయాలని 150.000 రూపాయలు డొనేషన్ చేసిన ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,గ్రామ పెద్దలు దాతలు ముందుకు వచ్చి తప్పకుండా పూర్తి చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిజారం రామచంద్రయ్య, బిజారం రాములు,బీరయ్య, భీమయ్య,ల్యగల చంద్రయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.








# సోషల్ వెల్ఫేర్ గురుకులాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ. నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్బీ06 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ఔట్సోర్సింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 14 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు కాలేజెస్ ఉన్నాయని వాటిలో వాచ్మెన్,అటెండర్, ఎలక్ట్రిషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఐసిటి కేటగిరీలలో స్కూలు కు ఐదు మంది చొప్పున 70 మంది విధులు నిర్వహిస్తున్నారని వీరికి గత ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.ఇచ్చేదే కొద్దిపాటి వేతనం అది కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి వచ్చిందని దసరా పండుగ కూడా మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ మాకు డబ్బులు ఇవ్వలేదని అందుకనే మేము జీతాలు ఇవ్వడం లేదని చెప్తున్నారని అన్నారు.ఎన్నికల ముందు అనేక వరాలు ఇచ్చిన ప్రభుత్వం కనీసం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ సత్యనారాయణ,సాంఘిక సంక్షేమ గురుకులాల ఉద్యోగులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కాంగ్రెస్ కార్యకర్తలే మా బలం. పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలు.డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఎలక్షన్ అయినా కాంగ్రెస్ గెలుపు అభివృద్ధిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో స్థానిక ఎన్నికల్లో కులకచెర్ల గ్రామ పంచాయతీలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎవరికి బి ఫోమ్ ఇచ్చిన వారిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పని చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు ముదిరాజ్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి అనందం,కడుమూరి రాంరెడ్డి,నాగని ఎల్లయ్య,మాజీ వార్డు నెంబర్లు మోత్కూర్ వెంకటేష్,ఇదిగల్ల శ్రీనివాస్, మిద్దె భీమయ్య, బిసి టౌన్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,కొమ్ము శ్రీనివాస్,భాను,రమేష్,స్థానిక కార్యకర్తలు,మహిళలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# -సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తున్న...

-ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, ఉపాధ్యాయ ,భాహుజన సంఘాలు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (ప్రజా గొంతుక):భారతదేశ అత్యున్నతమైన న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగినటువంటి దాడిని దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా కోరుచున్నాము ఒక కేసు విషయంలో వాదనలు జరుగు తున్నటువంటి క్రమంలో మతోన్మాద వ్యక్తి గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి ఎక్కించడం చాలా సిగ్గుచేటు ఈ దేశంలో దళితులు అధికార వర్గాల ప్రజలు ఒక అత్యున్నతమైనటువంటి న్యాయస్థానంలో ప్రధానమంత్రిగా ఉండ డము నచ్చకపోవడమైనటువంటిది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పట్టి ఉంటుంది కనుక మతోన్మాదిని కఠినంగా శిక్షించి మరొకసారి ఇటువంటి సంఘటన జరగకుండా కఠినమైనటువంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం ఒక దేశ అత్యున్న తమైనటువంటి ప్రధాన న్యాయమూర్తికి రక్షణ లేనటువంటి వ్యవస్థలో అణగారిన ప్రజలకు ప్రజలకు అట్టడుగు వర్గాలకి ఏ ప్రభుత్వాలు రక్షణగా నిలుస్తావని డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా భారత దేశ అత్యున్నత మైనటువంటి న్యాయస్థానంలో ఉన్నటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగినటువంటి చర్య కేంద్ర ప్రభుత్వాన్ని గాని మతోన్మాదులకు చెంపపెట్టుగా ఉండాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఆ మతోన్మాద లాయర్ ని కఠినంగా శిక్షించి మరొకసారి ఇటువంటి సంఘటన జరగకుండా పునరావృతం కావాలని దళిత సంఘాలు మరియు మేధావులు ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేశారు.



# అందెలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

ఒక వర్గం మెప్పుకోసం పనిచేస్తున్న అధికార యంత్రాంగం – శ్రీరాములు అందెల హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నిన్న సుల్తాన్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి బొడ్రాయిపై ఒక వర్గం వారు కారు ఎక్కించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈరోజు సుల్తాన్ పూర్ లో ధర్నా చేపట్టాలని పిలుపునివ్వడంతో ఉదయాన్నే బాలాపూర్ సిఐ సుధాకర్ మరియు ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి...శ్రీరాములు ని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మూడు నెలల క్రితం అక్రమంగా నిర్వహిస్తున్న మదర్స పై చర్యలు తీసుకోవాలని గ్రామంలో ధర్నా చేయడం జరిగిందన్నారు... అధికారులు మరియు పోలీసు యంత్రాంగం ఒక వర్గం వారి మెప్పుకోసం పనిచేస్తున్నారని హిందువులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ శుక్రవారం వరకు సమస్యను పరిష్కరించకపోతే హిందూ సంఘాలతో కలిసి మదర్సాను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మండలానికి నూతన వ్యవసాయ అధికారి

ప్రజాగొంతుక(పాపన్నపేటఅక్టోబర్ 6) పాపన్నపేట మండల వ్యవసాయ శాఖ అధికారిగా ప్రత్తిగుడుపు శ్రీనివాస రాజు సోమవారం ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం తేనికెళ్ల క్లస్టర్ నుంచి ఆయన ఇక్కడికి పదోన్నతిపై వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన పి. నాగమాధురి మెదక్ జిల్లా కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.



# వరి క్షేత్రాలను సందర్శించిన

## వ్యవసాయ విస్తరణ అధికారి అత్తే. సుధాకర్



భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: ఈరోజు భీమారం మండల కేంద్రంలో వరి పంట క్షేత్రాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి .వరి పంటలో పాము పొడ మరియు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించినట్టు తెలపడం జరిగింది.దీని నివారణకు హెక్సా కొనసాల్ంవాలిడామైసిన్ 400 %ఎశ్రీ% ప్లాంటోమైసిన్ 80%స్త్ర% ఎకరానికి కలుపుకొని పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగింది.



# సత్య సాయి శత జయంతి ఉత్సవాలు

భీమారం మండలం ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండల కేంద్రంలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా సాయి, ప్రతి ఇంట సాయి కార్యక్రమం నిర్వహించారు. నూతన భక్తులకు స్వామివారి చిత్రపటాలను పంపిణీ చేశారు. అనంతరం సత్యసాయి ఆలయంలో శివలింగానికి మహా రుద్రాభిషేకం చేశారు. పూజ అనంతరం భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## అమ్మవారి వేలం పాటలో దక్కించుకున్న చీరను.. మాజీ మంత్రికి బహుకరణ శ్రీనివాస్ గౌడ్

మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్ జల్ పల్లి గ్రామం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జలపల్లి గ్రామంలో.. నవరాత్రులలో భాగంగా.. జలపల్లి మున్సిపాలిటీ లో వీకర్ సెక్షన్ కాలనీ జై దుర్గా దేవి యూత్ అసోసియేషన్ అమ్మవారి చీరను వేలం పాటలో.. మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్ కైవసం చేసుకోవడం జరిగింది.. మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి శ్రీనివాస్ గౌడ్ అమ్మవారి చీరను బహుమతిగా ఇవ్వడం జరిగింది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం ఉన్నా మంత్రి గానే ఉండాలని అమ్మవారిని కోరుకొని చీర బహుమతిగా అందజేశానని ఇంతకుముందు కూడా మంత్రిగా చూడాలనుకున్నానని ఆ అమ్మవారి దయ సబితా ఇంద్రారెడ్డి పై ఉండాలని ఈ చీరను బహుమతిగా అందజేశానని శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో డి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది



## దిశా దశ చూపనున్న చిలుక కాలనీ నూతన కమిటీ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలోని చిలుక కాలనీ అభివృద్ధి, శ్రేయస్సు కోసం వాసులు ఏకగ్రీవంగా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. మొత్తం 21 మంది సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో చిలుక వినోద్ అధ్యక్షుడిగా, హన్మకొండ ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా, గజ్జల సుమన్ ప్రధాన కార్యదర్శిగా, నక్క వినయ్ సహాయక కార్యదర్శిగా, పొన్నాల విప్లవ్ కోశాధికారిగా బాధ్యతలు చేపట్టారు.అదేవిధంగా చిలుక భాను, పొన్నాల పవన్, నక్క విక్కీ, నద్దునురి సిద్దులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కాలనీ వాసులందరూ ఏకగ్రీవంగా ఎన్నికలను సమర్థిస్తూ, కొత్త కమిటీపై విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, శుభ్రతా కార్యక్రమాలు, యువత అభివృద్ధి వంటి అంశాలపై సమిష్టిగా కృషి చేస్తాం. కాలనీ ప్రజల అంచనాలను నెరవేర్చడానికి ప్రతి ప్రయత్నం చేస్తాం అని హామీ ఇచ్చారు.సమావేశంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పని చేయాలి



గండీడ్ అక్టోబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా
గండీడ్ మహమ్మదాబాద్ లో ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని, కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు తెలిసేలా వివరించాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉన్న కాంగ్రెస్ బాకీ పత్రికను విడుదల చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక ఎన్నికల్లో మన ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. పరిగి నియోజకవర్గంలో అత్యధిక స్థానాలను గెలవాలని,బి.ఆర్.ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని సూచించారు. పట్టణాల్లో, గ్రామాల్లో. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన దొంగ హామీలను వివరించాలి, అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం వచ్చిన సమయంలో నిలదీసి అడగాలని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## షేక్ అహ్మద్ అలీ కి గాంధీ ఇన్స్పిరేషనల్ అవార్డు

ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్ హైదరాబాదులో గల తెలుగు యూనివర్సిటీ నాంపల్లిలో జరిగిన గాంధీ ఇన్స్పిరేషనల్ అవార్డ్స్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ ఎస్ మధుసూదనాచారి ఎమ్మెల్సీ ఎక్స్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ చేతుల మీదగా జనేత్రి ఫౌండేషన్ తరపున షేక్ అహ్మద్ అలీ కి ఈ సన్మానం షీల్డ్ అవార్డ్ ఇవ్వడం జరిగినది. సంస్థకు చేసిన సేవలకు గుర్తించి ఈ అవార్డు రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. ముందు ముందు సంస్థ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటానని నాకు ఈ అవార్డు రావడానికి జనయేత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కి నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి గారు. కాంగ్రెస్ బాకీ పత్రికను విడుదల చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల,చౌడపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తలు పని చేయాలనీ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలకు వివరించాలని తెలిపారు.ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కి,ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో,మీ అమూల్యమైన ఓటుతో బుద్ధి చెప్పాలని మహేష్ రెడ్డి అన్నారు.అత్యధిక స్థానాలు పరిగి నియోజకవర్గంలో గెలవబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాజు,సుధాకర్ రెడ్డి,ముఖ్య నాయకులు,కార్యకర్తలు,యువకులు అందరూ,కలిసి కట్టుగా పార్టీ బలాపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.





## యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,,వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ లిమధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దివంగత దమ్మాలపాటి దేశపతి గారి సతీమణి స్వాతంత్ర సమరయోధురాలు రోశమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గాంధీ పదం మండల అధ్యక్షులు బోడేపూడి గోపీనాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓట్ల రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచి ముప్వ వెంకయ్య బాబు కర్లపూడి వాసు నన్నెబోయిన గంగరాజు భూక్యా శ్రీకాంత్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## మాదిగలకు మంత్రి క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్, డిమాండ్.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో పాత్రికేయుల నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,హాజరై మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24, గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.మాదిగలకు, డబ్బులు మరియు పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కోల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, గంగాధర మధుసూదన్,చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్,న్యాతరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాల మేరకు గ్రామీణ పట్టణ ప్రాంతా ల్లో ప్రజలకు ప్రధానముగా క్యాన్సర్ ప్రభావం గురించి సంపూర్ణముగా అవగాహన పరచాలి అని తెలిపారు. కనుక మండల పీహెచ్ సీ పరిధిలో దెందుకూరు వైద్యులు డాక్టర్ సాయి పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో మధిర 2సబ్ సెంటర్ ఎస్సి కాలనీ నందు ముఖ్యముగా మహిళలను కొంతమందిని సమావేశపరచి సంపూర్ణముగా బ్రెస్ట్ క్యాన్సర్ గురించి డాక్టర్ జాహన్వి వివరించి బెస్ట్ క్యాన్సర్ గురించి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ సుబ్బలక్ష్మి, లంకా కొండ య్య ఎఎన్ఎమ్ వి విజయ్ కుమారి ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ చోరీ సంతకాల సేకరణకు అనూహ్య స్పందన

### మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం.



((ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... బీసీ 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు.. విమర్శకులకు చెంపపెట్టు: కిచ్చెన్న ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం... అలాంటి పాశుపతాస్త్రాన్ని కొల్లగొట్టేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ అధిష్ఠానం ం టీపీసీసీ ం కేఎల్ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఓట్ల గల్లంతుపై హస్తం నేతలు సంతకాల సేకరణ చేపట్టారు. దీనికి అనూహ్య స్పందన వచ్చిందని నాయకులు తెలిపారు.ఈనెల 15న కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఎన్నికల కమిషన్ కు ప్రజాభిప్రాయాన్ని సంతకాల రూపంలో తెలియజేస్తామన్నారు. ఓట్ చోరీ సంతకాల సేకరణలో పాల్గొన్న నాయకులతో జనాభిప్రాయాన్ని కిచ్చెన్న తెలుసుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం07 అక్టోబర్ 2025



## ఘనంగా దుర్గా మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం..

ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్ 6//హత్నూర మండలం కాసాల గ్రామంలోని శ్రీ శ్రీ దుర్గా భవాని మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా సోమవారం దుర్గా మాతాకు వేద పండితులు హరి పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,చండీ హోమం,గణపతి పూజ పూర్ణాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ దుర్గా మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావంతో నడుచుకోవాలని సూచించారు.అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.వార్షికోత్సవాన్ని దాతల సహాయ సహకారాల తో వైభవంగా నిర్వహించినట్లు,అదేవిధంగా అన్న దాన కార్యక్రమం చేపట్టి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



## ఆవుల రాజిరెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన:
### హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్06//విదేశీ పర్యటన ముగించుకుని స్వగ్రామం మాసాయి పేట కు వచ్చిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి సోమవారం హత్నూర మండలం కాసాల, దౌల్తాబాద్, రెడ్డి ఖానాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి నివాసంలో ఆయనను కలసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటంల వెంకటేష్,రెడ్డి ఖానాపూర్ గ్రామానికిచేందిన అనిల్ రెడ్డి, పల్వనూర్ గ్రామ మాజీ సర్పంచి ఆంజనేయులు, దౌల్తాబాద్,గ్రామానికి చెందిన హకీమ్,సాయి, దుర్గం గౌడ్, అజీజ్,సుధాకర్ రెడ్డి, దౌల్తాబాద్ మాజీ సర్పంచి వెంకటేశం,ఈశ్వర్, జోగయ్య, తదితరులు ఉన్నారు

## అసంక్రామిక వ్యాధుల నియంత్రణకు సమగ్ర చర్యలు అవసరం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా సమగ్ర అధికారుల



కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు తెలంగాణ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) ప్రోగ్రాం యాప్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం, అలాగే ఎన్.సి.డి. కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్.సి.డి. స్క్రీనింగ్ నిర్వహించినప్పుడు రోగుల కేసు వివరాలు, పరీక్షలు, చికిత్స, రిఫరల్ మరియు ఫాలో అప్ వివరాలను యాప్ లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.ఆర్.రాజమౌళి, డా.బి.శ్రీరాములు, డా.కె.వి.సుధాకర్ రెడ్డి, డా.బి.కిరణ్ కుమార్, జిల్లా ఎన్.సి.డి. కోఆర్డినేటర్లు ఎ.మధుసూదన్, టి.రాజేశం, జిల్లా డేటా మేనేజర్ మహేందర్ మరియు ఎం.ఎల్.హెచ్.పీలు పాల్గొన్నారు.అదే విధంగా సోమవారం గద్దలపల్లి పీహెచ్‌సీ పరిధిలోని సిరిపురం ఉపకేంద్రాన్ని డా.వాణిశ్రీ సందర్శించారు. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూ ఏ ఎస్) కింద ఎంపికైన సిరిపురం ఉపకేంద్రానికి ఎక్స్టర్నల్ అసెస్మెంట్ నిర్వహించేందుకు ఢిల్లీలోని టీమ్ సభ్యులు డా.ప్రశాంత్, డా.కనుప్రియా లు వచ్చి తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.

## అక్టోబర్ 8న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరెటర్ ,అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.



## టిక్లీ అకాల మరణంతో.. దిగ్భ్రాంతికి లోనైనా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కే.సి తండాలో... మాజీ ఎంపిటిసి జాటోత్ బద్రి నాయక్ చెల్లెలు రాత్లావత్ టిక్లి అకాల మరణం చెందడంతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన కేసి తండా గ్రామానికి చేరుకొని టిక్లీ మృతదేహం పై పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని కుటుంబ సభ్యులకి తెలియజేస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## స్థానిక సమస్యల ఎన్నికలపై సిపిఎం సై




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/6 17 ఎంపీటీసీలు గాను ఒక జెడ్పిటిసి కి సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ సారపాక పార్టీ కార్యాలయం జరిగింది సమావేశంలో పోటీ చేయాలని మండల కమిటీ నిర్ణయించింది ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు ఎంబి నర్సారెడ్డి పాల్గొని బూర్గంపాడు మండలంలో 17 ఎంపీటీసీలు గాను ఒక జడ్పిటిసి కి పోటీ చేయాలని నిర్ణయించడం జరిగింది, ప్రజల పక్షాన రైతుల కోసం కార్మికుల పట్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హక్కుల కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరుతున్నాం, సిపిఎం పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని తెలిపారు, ప్రతి గ్రామంలో ప్రజా సమస్యల్ని తెలుసుకుని సర్వేలు నిర్వహిస్తూ సమస్యను పరిష్కారం అయ్యే విధంగా సిపిఎం పార్టీ పోరాడుతుంది,మండలంలో పోడు భూముల సమస్య పైన గిరిజనల పక్షాన నిలబడింది సిపిఎం పార్టీ ఫారెస్ట్ అధికారులు పత్తి చేలు పంటని నష్ట పెడుతున్న తరుణంలో సిపిఎం పార్టీ అండగా తెలిసింది పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం చేసే విధంగా, ఉంటుంది సిపిఎం పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లేసి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరుకుంటున్నాం డబ్బులు తోటి మందు సీసాల తోటి ఓట్లు కొనుక్కొని గెలిచిన తర్వాత ప్రజలకు మొఖం చూపించకుండా పోయే పరిస్థితి ఉంది సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు ప్రజల తరఫున పోరాడుతుంది సిపిఎం పార్టీ అని ప్రజలకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాండవుల రామనాథం, పాపినేని సరోజన, ఎస్.కెఅబిదా ,భయ్యా రాము,గుంటక కృష్ణ,రాయల వెంకటేశ్వర్లు



## గోపరపల్లిలో వరి పంట పరిశీలించిన వ్యవసాయ అధికారి బి. భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల పరిధిలోని గోపరపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ సోమవారం రోజున వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని కొన్ని పొలాల్లో వరి పంటలో కంకి నల్లి (వైట్ ఫ్లై) సోకిన దృశ్యాలు గమనించామని తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంటను తరచుగా పరిశీలించాలని సూచించారు. నల్లి వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు.అధికారి భాస్కర్ వివరించగా కంకి నల్లి నియంత్రణకు రైతులు స్పైరోమెసిఫిన్ (ఒబెరాన్) అనే మందును లీటరు నీటికి 1 మిల్లీ లీటర్ చొప్పున కలిపి సమానంగా పిచికారి చేయాలని సూచించారు. పిచికారి సమయంలో వాతావరణం ప్రశాంతంగా ఉండాలని, గాలి వేగం తక్కువగా ఉన్న సమయంలో పిచికారి చేయడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ముఖ్యంగా పంట చిరు పొట్ట దశలో వున్నపుడు మందు పిచికారి చేస్తే ఉత్తమ ఫలితాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాక, రైతులు పంటల ఆరోగ్యంపై నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని, ఏవైనా కొత్త లక్షణాలు గమనించినపుడు వెంటనే వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలి అని సూచించారు. సమయానికి సరైన చర్యలు తీసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## రైతుల శ్రేయస్సు కోరేది కేవలం ప్రజా ప్రభుత్వం మాత్రమే



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:రైతుల శ్రేయస్సు కోరేది కేవలం ప్రజా ప్రభుత్వం మాత్రమే అని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను సోమవారం కలిసి జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ ఖరీఫ్ సీజన్లో రెండు ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు.శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ జనగామ రైతులకు మేము నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి రైతుకు అండగా ఉంటున్నాము అని అన్నారు.కొన్ని సందర్భాల్లో ఇంటర్నేషనల్ ఎక్స్పోర్ట్ ధరలు తక్కువ ఉన్నందున ప్రైవేటు వ్యాపారస్తులు రైతులకు తక్కువ ధరలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.రైతులకు ఇబ్బందులు రాకుండా ఈ ప్రజా ప్రభుత్వం లో రైతులకు మద్దతు ధర పొందాలని ఉద్దేశంతో తొందరలో రెండు ఐకెపి సెంటర్ల(కొనుగోలు కేంద్రం లు) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.దానికి జిల్లా కలెక్టర్ వెంటనే సానుకులంగా స్పందించి జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు లో రెండు ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులకు చర్యలు చేపట్ట వలసింది గా ఆదేశించారు.అతి తొందర్లోనే రైతులకు మద్దతు ధరలతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్షలోమ్, డీఆర్డిఓ పిడి వసంత,ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్,సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రచారం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 6) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం కొత్తగట్టు సింగారం,కొప్పుల, గోవిందపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నర్రరాజు, మేకల వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు ఇస్తూ ప్రజలకు విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గంగలో కలిపి ఎన్నికల రాగానే ప్రజల ముందుకు రావడం విడ్డూరమని ఎన్నికల ఇచ్చిన హామీలను రైతులకు రుణమాఫీ ఇస్తామని రైతుబంధు ఇస్తామని రుణమాఫీ చేయకుండా రైతుబంధు ఇవ్వకుండా వృద్ధులకు వితంతులకు పెన్షన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలలో మేము ఇది చేశాం అది చేశామని ప్రజలను మభ్యపెడుతూ ఇప్పుడు స్థానిక ఎన్నికలు రాగానే ఓటేయండి అంటూ వచ్చే నాయకులకు మాకు బాకీ కార్డు ఉన్నదని రావాల్సిన మాకు బాకీ ఇవ్వండని అడగాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సాయి చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త దాసరి శ్రీనివాస్ ఇటీవలే మరణించారు.వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని శ్రీ సాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్ధులు 25 కిలోల బియ్యం ఆర్థిక వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎడుమ ఐలయ్య,శానమైన శ్రీనివాస్ ,రెడ్డబోయిన బాలస్వామి,కారింగుల చంద్రారెడ్డి,కనబోయిన రఘు, కొర్ర శంకర్,సుద్దాల అంజయ్య,సారయ్య,ఇరుగు అశోక్,గుర్రం చంద్రయ్య,గుర్రం ఎల్లయ్య,గుర్రం పోచయ్య, ఇరుగు చంద్రయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్.



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డులో నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,18 వ వార్డ్ మాజీ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, పాల్గొన్నారు. ఆయన స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లును ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఇళ్లను అందించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి కలిగిందని చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ రూ 5 లక్షలతో తమకు సొంతిల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, చీరాల నరసింహ,సింగిరెడ్డి పద్మా రెడ్డి,పోగుల వీర రెడ్డి, హరినాథ్ రెడ్డి,గుర్రాల వెంకటేష్ యాదవ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి గుడిలో చోరీ

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:06:: మద్దూరు న్యూస్:: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, లద్నూరు గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో, రాత్రి



గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం బీభత్సం సృష్టించారు. మద్దూరులో పోలీస్ స్టేషన్ ఉండగా పోలీస్ స్టేషన్ కి కొద్ది దూరంలోనే ఉన్నటువంటి లద్నూరు గ్రామంలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో దొంగతనం జరగడం, మరియు అదేవిధంగా మండల పరిధిలో ఉన్న మోడల్ స్కూల్లో శనివారం సుమారు 6 లక్షల విలువ గల తొమ్మిది లాప్టాప్ లను మూడు కంప్యూటర్లను ఎత్తుకు వెళ్ళగా, వరుసగా దొంగతనాలు జరగడం అనేది మద్దూరు పోలీసులకు సవాల్ గా మారింది. వివరాల్లోకి వెళితే, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గుర్తు తెలియని వ్యక్తులు గుడి ముందు మద్యం సేవించి అనంతరం దేవాలయం గేటు తాళం బద్దలు కొట్టి లోనికి ప్రవేశించారని, మరియు గుడిలో ఉన్నటువంటి హుండీ తాళం పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు సుమారు ఇరవై వేల రూపాయల వరకు ఉంటాయని వాటిని దొంగలించారని తెలియజేశారు. మరియు వీరభద్ర స్వామి దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్నటువంటి వేణు దంపతులు ఉదయం రోజువారిగా పూజకు వెళ్లి చూడటంతో, గుడి గేటు తాళాలు పగలగొట్టి ఉన్నాయని, అదే క్రమాన నడుచుకుంటూ గుడి లోపలికి వెళ్లి చూడడంతో గుడిలో హుండీ తాళం కూడా పగలగొట్టి ఉండడంతో వెంటనే మద్దూరు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## త్రేతాయుగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ అందజేత




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డును త్రేతా యుగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ను పొందినట్లు తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ నయీమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక కార్యకర్త గా షేక్ నయీమ్ అమూల్యమైన సేవలు సమాజంలో దివ్యాంగుల కోసం రాజీలేని పోరాటం చేస్తూ వారిని చైతన్య పరుస్తున్నందుకు గాను మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డును ప్రధానం చేసినట్లు చెప్పారు. డాక్టర్ షేక్ నయీమ్ ఆదర్శప్రాయమైన సేవలు చాలా మందికి శాశ్వత ప్రేరణగా నిలుస్తున్నాయని గాంధేయ సూత్రాల సారాంశాన్ని – సత్యం, పట్టుదల నిస్వార్థ సేవను – తరాలకు మార్గనిర్దేశం చేస్తూ ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. త్రేతాయుగ్ ఫౌండేషన్భారత ప్రభుత్వం నీతి ఆయోగ్ కింద నమోదు చేయబడినట్లు తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరికలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 6) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన మండల మాజీ సోషల్ మీడియా ఇన్చార్జి మామిడి అశోక్ మరియు ఎమ్మార్పీఎస్ మండల వికలాంగుల అధ్యక్షులు మామిడి కుమారస్వామి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ ఓట్లు వేయవద్దని మళ్లీ ప్రజలు మోసపోవద్దని కోరారు.



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం సమాజానికి సిగ్గుచేటు

గండీడ్ అక్టోబర్ 6 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మరియు ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అత్యవసర ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవై పైన మధ్యాహ్నం ఒక లాయర్ బూటుతో దాడి చేయడం అనేది సభ్య సమాజం తలదించుకునే చర్యగా భావిస్తా ఉన్నాము ఒక న్యాయమూర్తికే ఈ విధంగా జరిగిందంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యను భారత ప్రభుత్వం సుమోటాగా స్వీకరించి తక్షణమే దాడి చేసినటువంటి వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో గండీడ్ మండల మాజీ జెడ్పిటిసి జంగాల్ల వెంకటయ్య ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, డప్పు కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు చిట్లపల్లి మహేందర్, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య గండీడ్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జె.వివేకానంధ్, ఎరుకలి సంఘం మండల అధ్యక్షులు రెడ్డిపల్లి చెన్నప్ప, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాగయపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కామి సంజీవులు,బద్దుల రాములు,అడ్వకేట్ దొడ్డే రాము,కొమ్ము అనిల్ కుమార్, అశోక్ , హస్నాబాద్ కృష్ణయ్య, పసుల మైబు, పెద్దయ్య,డి.చెన్నయ్య, గుముడాల కేశవులు కొప్పుల అప్పి,తదితరులు పాల్గొన్నారు.

## శాటర్ బాక్స్ లో కట్టెపుల్లలు:

### :మోటారు కాలిపోయిన దుస్థితి:

### :అనుమానితులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)

అక్టోబర్:06:: మద్దూరు న్యూస్:: కక్షతో కావాలనే నా బావి వద్ద ఉన్నటువంటి షాటర్ బాక్సులో గుర్తు తెలియని వ్యక్తులు కట్టె పుల్లలు పెట్టారని, అలా చెయ్యడంతో తనకి వ్యవసాయానికి సహాయపడే బోరు మోటారు కాలిపోయిందనీ, అలా కాకుండా శాటర్ బాక్సులో విద్యుత్ వైర్లు తీసి పెట్టినట్లయితే, విద్యుత్ షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది కదా అని గందు శంకర్ బాబు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇట్టి విషయం పై తన వ్యవసాయ భూమి వద్ద చుట్టూ ప్రక్కల ఉన్న పలు వ్యక్తులపై అనుమానం ఉన్నట్లుగా, వారిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారించవలసిందిగా, సెప్టెంబర్ 23వ తేది మంగళవారం నాడు మద్దూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయ్యగ, మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ వారిని పిలిపించి విచారిస్తానని అన్నట్లు, శంకర్ బాబు తెలియజేశారు.



## జల్ పల్లిలో ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని.. షేక్ జాంగిర్ ఆధ్వర్యంలో ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ నాయకులు జలపల్లి మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ఐఎన్టియుసి అధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ నవాజ్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది



తరిగొప్పుల మండల ప్రజా గొంతుక ప్రతినిధి (ఎం. సుధాకర్) అక్టోబర్ 6 ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బోతలపర్రె గ్రామం నుండి యువకులు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది , చేరికలను ఉద్దేశించి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మన ప్రధాని గౌరవ శ్రీ నరేంద్రమోడీ గారి సాహసోపేత నిర్ణయాలు అభివృద్ధి పనులు దేశం పట్ల నిబద్ధతకు ఆకర్షితులై ఈరోజు పెద్ద సంఖ్యలో యువత చేరారన్నారు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకోవాలని అన్నారు చేరిన వారిలో మూడావత్ రాజకుమార్, మాలోత్ రాజు ,మూడవత్ వెంకన్న, ముడికే వీరస్వామి, భూక్య రాజు ,భూక్య బిచ్చు ,భూక్యరామస్వామి, ముండావర్ వీరన్న, ముండావర్ రాజన్న, ముండావర్ కుమార్, మౌర్య సంపత్ ,కార్యక్రమంలో బొత్తల పర్రె బూత్ అధ్యక్షులు నో నునుగోప్పుల మహేష్ యాదవ్ ,జిల్లా కిసాన్ మోర్చా జిల్లాఉపాధ్యక్షులు రాం నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కొనిరాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం07 అక్టోబర్ 2025

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) .వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో 1995- 96 బ్యాచ్ చదివిన పదవ తరగతి విద్యార్థులు తమ స్నేహితులతో, తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఆనాటి మధురానుభూతులను, స్నేహితులతో , ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ కొనసాగించిన, విద్యార్థులకు నాయకత్వం వహించిన బండి కృష్ణమూర్తి మాట్లాడుతూ 30 సంవత్సరాల తరువాత స్నేహితులందరూ ఉపాధ్యాయులతో కలవడం చాలా సంతోషించాల్సిన విషయమని, ఇలాంటి మధురానుభూతిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, స్నేహితులంతా తమకున్న స్నేహాన్ని నిరంతరం కొనసాగించాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాస్యం వెంకటేశ్వర్లు, తోట రవీందర్, గంగాధర్ , ప్రభాకర్ , బెంజిమెన్, సూర్యనారాయణ ,శేషయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరితోపాటు విద్యార్థులు విష్ణు బాబు, వీరన్న, వెంకటేశ్వర్లు, హుస్సేను, శ్రీకాంత్, వెంకన్న, రాము, కృష్ణ, సీతారాం, శ్రీనివాస్, నిజాముద్దీన్, కండియా, సుధాకర్,, రాఘవాచారి, కర్ణాకర్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, శ్రీనివాస్, దేవ్ సింగ్, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్, వెంకన్న,, శ్రీనివాస్, యాకస్వామి, శుక్రుమియా, స్వామి, రమేష్, విజయ్ కుమార్, సుధాకర్, రియాజ్, పాపారావు, శ్రీనివాస్, వెంకన్న, సువర్ణ, పూర్ణిమ, హేమలత, షైనజ బేగం, వాసవి, ఉమారాణి, మాధవి, సరిత, విమల, హేమ, బిపాషా, సుశీల, కవిత, స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు ( సుమారు 56 మంది విద్యార్థులు) . ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతంగా పూర్తి చేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం



ప్రజాగొంతుక న్యూస్/హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన,జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లుతెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది.సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం,ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్,జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు.అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం,కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ రోజు తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు.అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు,షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్,సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి.





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల గురించి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామంలో నుండి బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటున్నారని తెలిపారు. అలాగే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశాడు. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం తీసుకువచ్చిన పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. అలాగే ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పేర్లను నమోదు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామం నుండి బిజెపి అభ్యర్థులు తప్పకుండా పోటీలో ఉంటారని గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్, పిఎసిఎస్ఈ మాజీ వైస్ చైర్పర్సన్ సిద్దులు, మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షులు చక్రపాణి, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు చిమ్మల నరేందర్ రెడ్డి, నగేష్, పరంధాములు, సందీప్, సురేష్, రమేష్, రాజశేఖర్, మరియు గ్రామాల భూత అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# వ్యాపార విభేదాల నేపథ్యంలో హత్య నిందితుల అరెస్ట్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 6 )మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన షేరి మహబూబ్ తండ్రి సర్దార్ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మెదక్ రూరల్ సీఐ జర్జ్ గారు తెలిపారు.నిందితుల వివరాలు :ఏ 1: కర్ర విట్టల్ %ూ/శీ% దుర్గయ్య, వయస్సు: 45 సంవత్సరాలు.ఏ 2: కర్ర రాజమణి %ఔ/శీ% విట్టల్, వయస్సు: 40 సంవత్సరాలు.ఏ 3: కర్ర యాదగిరి %ూ/శీ% విట్టల్, వయస్సు: 25 సంవత్సరాలు.ఏ 4: కర్ర మహేష్ %ూ/శీ% విట్టల్, వయస్సు: 23 సంవత్సరాలు.దర్యాప్తులో భాగంగా సేకరించిన సాక్ష్యాధారాలు, వాంగ్మూలాలు, మరియు ఇతర ఆధారాల ప్రకారం, మృతుడు షేరి మహబూబ్ %ూ/శీ% సర్దార్ మరియు నిందితులు కర్ర విట్టల్, కర్ర రాజమణి, కర్ర యాదగిరి, కర్ర మహేష్ (ఏ 1 నుండి ఏ 4) మధ్య వ్యాపార పోటీ కారణంగా పాత విభేదాలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో 05.10.2025 న రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో, ఎడుపాయల 1వ బ్రిడ్జి సమీపంలో, నిందితులు ఏ 1 నుండి ఏ 4 వరకు ఉద్దేశపూర్వకంగా మృతుడు మహబూబ్‌పై దాడి చేసి, చేతులతో కొట్టి, నేలకేసి తోసి, కాళ్లతో ఛాతిపై తన్నడం, గుద్దడం ద్వారా తీవ్ర గాయాలు కలిగించారు. అనంతరం మృతుడు చికిత్స కోసం సూఫీ ఆసుపత్రి, మెదక్ కు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు.దర్యాప్తులో భాగంగా లభించిన నిందితుల ఒప్పుకోలు, సాక్షుల వాంగ్మూలాలు, మరియు వైద్య ఆధారాల ఆధారంగా, ఏ1 నుండి ఎ4 వరకు నిందితులు పాత విభేదాలు మరియు వ్యాపార పోటీ కారణంగా షేరి మహబూబ్‌ను హత్య చేసినట్లు నిర్ధారించబడింది అని మెదక్ రూరల్ సీఐ జర్జ్ గారు తెలిపారు.

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన తెలంగాణ రాష్ట్ర గౌరవ హై

# కోర్టు జడ్జి సూరేపల్లి నందా



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 6 )మెదక్ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన తెలంగాణ రాష్ట్ర గౌరవ హై కోర్టు జడ్జి సూరేపల్లి నందాతెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా గారికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు.మెదక్ పర్యటన లో చర్చికి వచ్చిన గౌ :హై కోర్టు జడ్జికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ శ్రీనివాసరావు స్వాగతం పలికారు. చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి నిర్వాహకులు చర్చి ప్రాముఖ్యతను గౌరవ హైకోర్టు జడ్జి గారికి వివరించారు.జర్జి వెంట ప్రధాన న్యాయ మూర్తి నీలిమ, శుభవల్లి ,ప్రభాకర్, కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,మెదక్ ఆర్డిఓ రమాదేవి తదితరులు ఉన్నారు.



# వరద నష్టం అంచనాకు కేంద్ర బృందం మెదక్ జిల్లాలో పర్యటన

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 6 )ఈనెల 8వ తారీకు మెదక్ జిల్లాలో పలు మండలాల్లో వరద నష్టం పై కేంద్ర బృందం పర్యటన సుధీర్ఘంగా వివరించనున్న జిల్లా పాలన యంత్రాంగం వరద నష్టంపై కేంద్ర బృందం పర్యటన రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ,ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు .వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టం అంచనా వేయనుందన్నారు.మెదక్ మండలం, నిజాంపేట మండలం , రామాయంపేట మండలం,హవేలీ ఘనపూర్ మండలం ,పాపన్నపేట మండలలలో పర్యటన కొనసాగుతుందన్నారు. ఈ బృందంలో ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు, రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు ఉన్నారాని, కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో నేరుగా మాట్లాడనుందన్నారు.